
నాగారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ వాణీరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి తదితరులు


జవహర్‌నగర్‌లో మేయర్ కావ్య, కమిషనర్ రామలింగం


పోచారం మున్సిపల్ కార్యాలయంలో..


జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ హరీశ్ తదితరులు

మెరిసిన మువ్వన్నెల జెండా

మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో దేశ భక్తి వెల్లివిరిసింది. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమర యోధులు, భారత రాజ్యాంగం గురించి వివరించారు. విద్యార్థులు తమ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. – మేడ్చల్ జోన్


సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ అపర్ణ


ప్రతాపసింగారంలో విద్యార్థులతో వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


శామీర్‌పేట్ నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..


దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు

మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో..



భారత మాత వేషధారణలో చిన్నారి


కీసర ఎంపీడీఓ కార్యాలయంలో..


ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయంలో.. తహసీల్దార్ విజయలక్ష్మి


శామీర్‌పేట్ మండల పరిషత్ కార్యాలయంలో.. ఎంపీపీ హారిక


ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శామీర్‌పేట్ క్యాంపస్‌లో..


జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.. శ్రీకాంత్‌యాదవ్


ఘట్‌కేసర్‌లో.. ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ అరుణారెడ్డి


గోసాయిగూడలో..


పూడూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు


మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో..


కీసరగుట్టలో ఆర్య వైశ్య అన్నదాన సత్రంలో..


మేడ్చల్ గ్రంథాలయంలో..


కీసర గ్రామ పంచాయతీ కార్యాలయంలో..


ముత్వెల్లిగూడ డ్రీం హోమ్స్ కాలనీలో..


మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో..

కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉత్తమ అధికారులు,ఉద్యోగులు వీరే..


పద్మజారాణి (డీఆర్‌డీఏ పీడీ)



విజయకుమారి (డీఈఓ)


రాజేందర్ (జిల్లా పౌర సరఫరాల శాఖ జీఎం)


రేవతి (భూగర్భ జల వనరుల అధికారి)


రుూన్సీ రాణి (బీసీ అభివృద్ధి జిల్లా అధికారి)


మోహన్‌రావు (సీపీఓ)


ఆనంద్ (మెడికల్ అధికారి)


కిశోర్ బాబు (డీపీఆర్‌ఓ సీనియర్ ఫోటోగ్రాఫర్)


చందు (కలెక్టర్ సీసీ)


శ్రీనివాస్‌రెడ్డి (అడిషనల్ కలెక్టర్ సీసీ)


దేవేందర్

వేణు


జేమ్స్

ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం

వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఏడుగురు జిల్లా అధికారులతో సహా 85 ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ హరీష్ ఉత్తమ ఉద్యోగి అవార్డులు(ప్రసంశాపత్రాల) ప్రదానం చేశారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ మైదానంలో జెడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్‌లతో కలిసి ఆయన అవార్డులు అందజేశారు.

–సాక్షి, మేడ్చల్ జిల్లా

అభివృద్ధి, సంక్షేమంలో మేటి మేడ్చల్ జిల్లా

- జిల్లా కలెక్టర్ హరీశ్
- కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం
- జెండా వందనం చేసి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్

సాక్షి,మేడ్చల్ జిల్లా: అభివృద్ధి, సంక్షేమంలో మేడ్చల్ జిల్లా ముందంజలో ఉందని, మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ హరీష్ అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ కలెక్టరేట్ మైదానంలో జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామాలు, పట్టణాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పల్లె, పట్టణ ప్రగతి ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక భద్రత కోసం వృద్ధాప్య, వితంతు, గీత కార్మిక, చేనేత, ఒంటరి మహిళలకు, బోదకాల వ్యాధిగ్రస్తులు, బీడీ కార్మికులకు మొత్తంగా 1,49,114 మంది పింఛన్ దారులకు ప్రతీ నెలా రూ.36.42 కోట్లు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. 2,785 స్వయం సహాయక సంఘాలకు రూ.152.93 కోట్లకు గాను రూ.125.97కోట్లు పంపిణీ చేశామన్నారు.

మహిళా సంఘాలకు రూ.30 కోట్లు పంపిణీ..

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ(డీఆర్డీఏ) ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.30 కోట్ల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ హరీష్ అందజేశారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 1658 సంఘాలకు రూ.78 కోట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జెడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, జిల్లా కోఆపరేటివ్ డైరెక్టర్ మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్

క్లుప్తంగా...

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని గురువారం రాత్రి మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, అంబేడ్కర్ సమైక్య సంఘాల అధ్యక్షుడు రాపోలు రాములు, మున్సిపల్ చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల అభ్యున్నతి


యాత్రను ప్రారంభిస్తున్న హరివర్ధన్‌రెడ్డి

కీసర: పేదల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు హాథ్ సే హాథ్ జోడో యాత్రను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు ఈ యాత్ర చేపడుతున్నామన్నారు.

ఆలయంలో గడప పూజ

పోచారం: అన్నోజిగూడలో నూతనంగా నిర్మిస్తున్న కాటమయ్య ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో గడప పూజ నిర్వహించారు. చైర్మన్ కొండల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు సాయిరెడ్డి, రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

శామీర్‌పేట్: తూంకుంట మున్సిపాలిటీలోని గాయత్రి మహాక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం గాయత్రి అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారికి అభిషేకం, గాయత్రి హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యుత్ సమస్యకు పరిష్కారం

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని 17, 18వ వార్డుల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్న స్థానికుల విన్నపం మేరకు ఘట్‌కేసర్ ఏఈ సతీశ్‌కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డితో కలిసి గురువారం ఇక్కడ పర్యటించారు. లో ఓల్టేజ్ కారణంగా ఇళ్లలోని ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోయాయని స్థానికులు పేర్కొన్నారు. స్పందించిన ఏఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

అనాథాశ్రమం ప్రారంభం

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని 1వ వార్డులో గురువారం కాకతీయ అనాథ ఆశ్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి ప్రారంభించారు. అనాథ పిల్లల కోసం ఆశ్రమం ప్రారంభించడం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, నర్సింగ్‌రావు, ఆశ్రమం నిర్వాహకుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని న్యూ లిటిల్ హైస్కూల్ ఆవరణలో ఉన్న సరస్వతి మాత ఆలయంలో వసంత పంచమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మంజులాప్రకాశ్ ఆధ్వర్యంలో వేద పండితులు అమ్మవారికి, వినాయకుడికి అభిషేకం నిర్వహించారు. అనంతరం హోమం, సామూహిక కుంకుమార్చన, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు.

గాంధీ విగ్రహావిష్కరణ


గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ గోపాల్‌రెడ్డి

కీసర: కరీంగూడ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ కొకుట్ల గోపాల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాధవరెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.